సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 14 మే 2024 | పేజీలు 10

# క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును సమీక్షిస్తున్న డీఎస్పీలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును డీఎస్పీలు సమీక్షించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి, యర్రగుంట, గొందిరెడ్డిపల్లి పోలింగ్ కేంద్రాలను... గుంతకల్లు డీఎస్పీ జి.విజయభాస్కర్ రెడ్డి కసాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని ర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూలు పోలింగ్ కేంద్రానికి వేర్వేరుగా వెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు చేపట్టిన బందోబస్తు, ఓటర్ల క్యూ నిర్వహణ, 100 మీటర్లు, 200 మీటర్ల పరిధులను మరియు తీసుకున్న చర్యలను సమీక్షించారు.



# ప్రమాదంలో ప్రజారోగ్యం...

మారిన బిజీ బిజీ జీవన క్రమంలో ఇంటి ఆహారం తిందామన్నా అనేకమందికి తినే అవకాశం లేకుండా పోతోంది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులు కావడం.. లేదా ఒకరు ఉద్యోగం చేస్తుంటే మరొకరు వ్యాపారం చేస్తుండడం.. ఇంటిలో ఇద్దరు సంపాదిస్తే తప్ప పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వలేమన్న అభిప్రాయంతో ప్రస్తుతం అనేకమంది దంపతులు ఇంటిపట్టున ఉండడం లేదు. ఫలితంగా తప్పనిసరి పరిస్థితుల్లో హెూటళ్లపై ఆధార పడాల్సి వస్తుంది.

n అనంతపురం, విద్య మేజర్ న్యూస్ -



## కల్తీ ఆహారంపై కంట్రోల్ ఎక్కడ...

- ఎన్ని హెూటల్లు రెస్టారెంట్లకు లైసెన్సులు ఉన్నాయి...
- అనుభవం లేని చెఫ్.. కుక్ లు
- పలు హెూటలలో నిల్వ ఉన్న పదార్థాల వడ్డన..
- కానరాని ఆహార భద్రత అధికారులు...
- తూతూ మంత్రంగా దాడులు... ఆమ్యామ్యాలతో అంతంత మాత్రంగా చర్యలు...

04 పేజీలో

## ఓటు హక్కును వినియోగించుకున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బుల్

**కదిరి, మేజర్ న్యూస్ :**



కదిరి పట్టణంలోని రాయచోటి లోటులో కదిరి పట్టణంలోని రాయచోటి రోడ్డులోని పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కదిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పీబి మక్బుల్ అహ్మద్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమ వారం ఉదయం పోలింగ్ కేంద్రంలో కి ఓటు వేసి సిరా గుర్తు ను అనంతరం మీడి యాకు చూపెట్టారు. ప్రతి ఒకరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగిం చుకొని, మీకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట దంపతులు

**కదిరి, మేజర్ న్యూస్:**

కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆయన సతీమణి కందికుంట యశోదదేవిలు తమ ఓటు హక్కును అమృతవల్లి కళాశాలలో ఏర్పాటుచేసిన వినియోగించుకు న్నారు. అనంతరం మీడియా కందికుంట దంపతులు సిరా గుర్తు చూపెట్టడం జరిగింది. భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఫోటో నాకు కల్పించిందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బట్టి కందికుంట సూచించారు.

రాప్తాడులో పోలింగ్ శాతం భారీగా పెరిగింది

ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది

# విజయం మాదే..!

## మాజీ మంత్రి పరిటాల సునీత ధీమా



నసనకోటలోఓటు హక్కు వినియోగించుకున్న సునీత, ఇతర కుటుంబ సభ్యులు

- ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ సరళిని పర్యవేక్షించిన పరిటాల సునీత
- పలుచోట్ల వైసిపి నాయకుల అరాచకాలపై సునీత మండిపాటు

రాప్తాడు నియోజకవర్గ ఓటర్లలో కచ్చితంగా చైతన్యం కనిపించిందని.. ఈసారి వారు మార్పు కోరుకున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె సోమవారం ఉదయం నసనకోటలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులంతా క్యూలైన్లలో నిలబడి ఓటు వేశారు. అనంతరం ఆమె నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఉదయం కొన్నిచోట్ల పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంపై వెంటనే జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరికొన్ని చోట్ల సమస్యలపై కూడా ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇంకోవైపు నియోజకవర్గంలో చాలా చోట్ల హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. తోపుదుర్తి, మేడాపురం, నామాల, మద్దలచెరువు, నెమలివరం తదితర గ్రామాల్లో వైసిపి నాయకులు అరాచకాలకు పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పరిటాల సునీత వెంటనే జిల్లా ఎస్పీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు.

04



## ఓటుహక్కు వినియోగించుకున్న వైఎస్ఆర్ సీపీ అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని జనశక్తి నగర్ లోని కామ్రేడ్ రాంబాబు మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో వైఎస్ఆర్ సీపీ అనంతపురం ఎంపీ అభ్యర్థి మాల గుండ్ల శంకర నారాయణ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ స్టేషన్‌కు వచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మాలగుండ్ల శంకర నారాయణ కోరారు.

## సత్యసాయి జిల్లాలో ఓటర్లలో ఉరకలేసిన చైతన్యం...

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:**

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని ఓటర్లలో చైతన్యం ఉరకలేసింది. సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు



జిల్లాలోని పలు ప్రాంతాల లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీగా క్యూలో నిలబడ్డారు. సత్య సాయి జిల్లాలో సాయంత్రం 6 గంటల వరకు దాదాపు 75% ఓటింగ్ నమోదు అయినట్టు అధికారులు పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 73.01%, మడకశిరలో 74.25, హిందూపురంలో 73.32, పెనుకొండలో 78.77, పుట్టపర్తి లో 75.22, ధర్మవరంలో 76.10, కదిరిలో 72.24 శాతం ఓటింగ్ నమోదు

మిగతా 3లో



## పోలింగ్ స్టేషన్లోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి. యుగంధర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పార్లమెంట్ మరియు అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలలో లో భాగంగా గుంతకల్లు మున్సిపల్ ఆఫీసులోని ఎన్నికల పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ని ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని డిస్ట్రిక్ట్ ఇమ్మనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పి యుగంధర్ సందర్శించారు. ఓటు వేయడానికి వచ్చిన వారిలో ఎవరికైనా ఆరోగ్య సంబంధమైన సమస్యలు తలెత్తితే వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించాలని ఆయన డాక్టర్లు ను కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తప్పనిసరిగా ఉంచాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, డాక్టర్లు స్నేహపూర్వకంగా మెలుగుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఎవరికి ఎటువంటి ఆరోగ్య సమస్య తలెత్తిన వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. చికిత్స అందించడానికి కావలసిన ఓఆర్ఎస్ సాసెట్స్ ఎక్కువగా స్టాక్ ఉంచుకోవాలని చెప్పారు. వేసవి ఉష్ణోగ్రత ఉన్నందున ఓటర్లు వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉంటుందని ఈ నేపథ్యంలో వడదెబ్బకు గురి అయిన బాధితులకు సరైన చికిత్స అందించాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వారిలో ఎవరికైనా వీల్ చైర్ అవసరమైతే వాళ్లకు వీల్ చైర్ ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, డాక్టర్ రఘునాథన్, ఏఎన్ఎం శ్రీలత, ఆశ వర్కర్ జానకి పాల్గొన్నారు.

## గార్లదిన్నెలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్ ...





**గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** అసెంబ్లీ లోకసభ ఎన్నికలలో భాగంగా ఉదయం 6 గంటల నుండి ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.పోలింగ్ కేంద్రంలోని ఈవీ ఎంలు మొరాయించడంతో కాసేపు పోలింగ్ నిలిచిపోయి ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ సమయం ముగిసిన ఓటర్లలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు .పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరలిని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు , టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శైలజనాథ్ పరిశీలించారు. మండలంలో 80 శాతం పోలింగ్ నమోదయినట్లు తాసిల్దార్ లోకేశ్వరి తెలిపారు . ఎస్సై గౌస్ మహమ్మద్ భాషా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో ఇలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం 75 వీరాపురం గ్రామానికి చెందిన హరిజన రాజన్న సోమవారం మోటార్ సైకిల్ ఆటోకు ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు ఇలా... 75 వీరాపురం గ్రామానికి చెందిన హరిజన రాజన్న చిన్న కుమారుడు అనారోగ్యం కారణంగా హాస్పిటల్ కు బయలుదేరాడు. రాయదుర్గానికి సమీపంలోనే ఉన్న బీటీపీ రోడ్డు కొత్త ఇండ్లు దగ్గర ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. రాజన్న కు భార్య రామలక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### టిడిపి వర్గీయులపై వైసీపీ నాయకులు దాడి...

## ముగ్గురికి తీవ్ర గాయాలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని అబ్బేదొడ్డి గ్రామంలో సోమవారం పోలింగ్ బూత్ వద్ద వైసిపి నాయకులు టిడిపి వర్గీయులు పై దాడి చేయడంతో పవన్ గౌడ్, నవీన్ గౌడ్‌తో మరోకరు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన టిడిపి వర్గీయుడు శంకరయ్య గౌడ్ అనారోగ్య కారణంగా ఓటు వేయడానికి అతని కుమారులు నవీన్ కుమార్ గౌడ్, పవన్ కుమార్ గౌడ్ లు పోలింగ్ బూత్ వద్దకు తీసుకెళ్లారు. ఓటర్ల క్యూ ఎక్కువగా ఉండటంతో పోలీసుల అనుమతితో అతన్ని లోనికి తీసుకెళ్తుండగా వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఒకరినొకరు వాదించుకొని ఘర్షణకు దిగారు. టిడిపి వర్గీయులు నవీన్ కుమార్ గౌడ్, పవన్ కుమార్ గౌడ్ పై వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. అక్కడి నుంచి వారిద్దరు పవన్ కుమార్ గౌడ్, నవీన్ గౌడ్ ఇంటికి వెళ్లారు. అయితే వైసిపి నాయకులు కేశవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రఘునాథరెడ్డి, బోయ తులసి, చిరంజీవి రెడ్డి తిరిగి వారి ఇంటిలోకి చొరబడి నవీన్ కుమార్ గౌడ్, పవన్ కుమార్ గౌడ్ పై మరోసారి కర్రలతో దాడికి పాల్పడ్డారు. దాడి సమయంలో జరిగిన తోపులాటలో కేశవరెడ్డి కింద పడి గాయపడ్డాడు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, టిడిపి నాయకులు ఎంకే.చౌదరి,పి.రవితేజ,పి. నారాయణస్వామి, జక్కలచెరువు గోవిందు తదితరులు గాయపడ్డ టిడిపి వర్గీయులను పరామర్శించారు.



## శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన గుమ్మనూరు శ్రీనివాసులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు సోమవారం ఉదయం 5.30గంటలకు గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షిస్తూ గుమ్మనూరు శ్రీనివాసులు కసాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది. అలాగే గుంతకల్లులోని రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది.



## ఓటు హక్కు వినియోగించుకున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శింగనమల వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు సోమవారం మండల పరిధిలోని బండమీద పల్లిలో తన ఓటు వేశా రు. అనంతరం గార్లదిన్నె మండలంలో ఎన్నికలకు సంబంధించిన ఓట్ల సరళిని పరిశీలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం అనంతపురం నగరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ హిరియల్ నదీమ్అహ్మద్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా ఓటర్లందరూ తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర భవిష్యత్తుకు తోడ్పాటునవ్వండి అని ప్రజలకు పిలుపునిచ్చారు.




## ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జెడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ సోమవారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని పి యాలేరు గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర దేశ నిర్మాణంలో భాగం కావాలని ఆమె కోరారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



**బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్:** బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీ పురం గ్రామంలో ఓటు హక్కును శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సోమవారం వినియోగించుకున్నారు.

## పెరిగిన పోలింగ్ శాతం

### పాత హడిగిలి గ్రామంలో 97 శాతం పోలింగ్



**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎక్కువ శాతం ప్రజలు ఓట్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. మండల పరిధిలోని మల్లి కేతి గ్రామంలో 89%, తిమ్మాలాపురం గ్రామంలో 93%, జాజుర్ కల్ళు గ్రామంలో 84%, పులకుర్తి గ్రామంలో 90%, చర్లపల్లి 88% మండలంలోని ఎక్కువ శాతం పాత అడగిలి గ్రామంలో 97% ప్రజలు ఓట్లు వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. రాత్రి 8:30 సమయంలో కూడా ప్రజలు క్యూలో నిలబడి ఓట్లు వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇరు పార్టీల ఏజెంట్లు అంగీకరించడంతో పోలింగ్ సజావుగా జరుగుతున్నట్లు అధికారులు తెలియజేశారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.



# సత్యసాయి జిల్లాలో ఓటర్లలో ఉరకలేసిన చైతన్యం...

▸▸ మొదటి పేజీ తరువాయి

అయినట్టు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలు దాటినప్పటికీ జిల్లాలోని చాలా ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూలో నిలబడ్డారు. ఉదయం రెండు గంటలపాటు ఏడు శాతం పోలింగ్ నమోదు ఆ తర్వాత గంట గంటకు పోలింగ్ శాతం పెరిగింది. జిల్లాలో చెదురు మదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్టు అధికారులు తెలిపారు.

# ఎదురుచూపులు...

- ఈవిఎం లలో అభ్యర్థుల భవితవ్యం
- జడ్జిమెంట్ డే కు 21 రోజుల నిరీక్షణ
- రాజకీయ భవిష్యత్తు పై ఆందోళన...

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసినా ఎన్నికలు ముగిసిపోయాయి. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి 21 మంది, అనంతపురం జిల్లాలోని ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలకు 113 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సోమవారం ఎన్నికలు ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో బందీ అయింది. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా 4వ విడతలో ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు జరగడంతో మరో మూడు విడతలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. దీంతో అభ్యర్థులకు జడ్జిమెంట్ డే కు 21 రోజుల నిరీక్షణ తప్పేలా లేదు. పోలింగ్ పల్స్ కూడా జూన్ ఒకటో తేదీ వరకు చెప్పకూడదని ఎన్నికల కమిషన్ స్పష్టం చేయడంతో ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు పడ్డాయన్న విషయంలో ప్రాథమిక స్పష్టత రాలేదు. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఇండిపెండెంట్ లు ఈ ఎన్నికల్లో పోటీపడినా.. ప్రధానంగా వైసిపి, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల నడుమే పోటి సాగిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఉరవకొండ, మడకశిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రభావం చూపినట్టు పేర్కొన్నారు. ఏదేమైనా 2024 సార్వత్రిక ఎన్నికలలో ఓటర్ మహాదేవుల్లు తమ భవితవ్యాన్ని ఏ విధంగా నిర్ణయించారన్న ఆందోళన అభ్యర్థులను వీడడం లేదు.



జై భారత్ నేషనల్ పార్టీ అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆకుల రాఘవేంద్ర 2024 సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.





# ఉరవకొండలో ఎన్నికలు ప్రశాంతం

## 78 శాతం పోలింగ్

**ఉరవకొండ** : ఉరవకొండ 149 అసెంబ్లీ నియోజకవర్గ సోమవారం జరిగిన ఎన్నికలలో 78 శాతం పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభానికి మునుపు అరగంట పాటు ఎన్నికల అధికారులు నమూనా పోలింగ్ ప్రక్రియ చేపట్టారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రతి కేంద్రం వద్ద షామియానాతో నీడను ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసే నిర్దేశిత సమయానికి క్యూలైన్లో నిలుచున్న ప్రతి ఒక్కరికి ఎన్నికల సిబ్బంది ఓటు వేసే అవకాశం కల్పించారు.తెదేపా ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తన స్వగ్రామం కౌకుంట్ల లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైకాపా అభ్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి, ఇండియా కూటమి అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తమ సొంత గ్రామం రాకెట్లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పోలింగ్ నిర్వహించడంలో ఎస్పీ విఫలమయ్యారు

## ధర్మవరంలో డి.ఎస్.పి, సీఐ ఏకపక్షంగా వ్యవహరించారు

### వైసీపీ అభ్యర్థి ఓటర్లను బెదిరిస్తున్న ప్రేక్షక పాత్ర వహించారు

**ప్రతి ఒక్కరికి ఓటు వేయించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ దే**

**రౌడీ షీటర్లు విజృంభిస్తున్నా పట్టించుకోలేదు**

**అధికారులు పోలీసులపై ఎన్డీఏ అభ్యర్థి ఆగ్రహం**



ధర్మవరం మేజర్ న్యూస్. సత్య సాయి జిల్లాలో పోలింగ్ నిర్వహించడంలో అటు ఎస్పీ ధర్మవరం డిఎస్పి సిఐలు పూర్తిగా విఫలమయ్యారని అందుకే ధర్మారంలో రౌడీ షీటర్లు విజృంభిస్తూ నానా బీభత్సం సృష్టించారని ఎన్ డి ఏ అభ్యర్థి సత్తి కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్ర వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో పోలీస్ సిబ్బంది అధికారులు తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తి కుమార్ యాదవ్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఎన్నికల అధికారులు ఏకపక్షంగా వివరించిన ప్రజలు మాత్రం వాటిని తిప్పి కొట్టి పెద్ద ఎత్తున ఓటింగ్ ఓటింగ్ లో పాల్గొనడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అయితే మొదట్లో ఈవీఎంలు మొరాయించడం లేదా సిబ్బంది నిర్లక్ష్యము అనేక ఇబ్బందులు తలెత్తిన ఓటర్లు మాత్రం ఎండను సైతం లెక్కచేయకుండా ఎన్ డి ఏ అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేశారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఓటర్ చేత ఓటు వేయించాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులదేనన్నారు. తాను కూడా ఓటర్లను ఇబ్బంది పెట్టవద్దని ఆర్ఓ దృష్టికి తీసుకెళ్లిన ఓటర్ల ఇబ్బందులను గుర్తించకపోవడం గుర్తించకపోవడం విచారకరమన్నారు. ధర్మారం చెందిన కొందరు ఆకు రౌడీలు, విజృంభిస్తున్న పోలీసు అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర వహించడం సిగ్గుచేటు అన్నారు. రౌడీ షీటర్లైన సుధాకర్ రెడ్డి ప్రతాపరెడ్డి జయరామిరెడ్డి వినయ్ గౌడ్ మారుతి కేశవరెడ్డి తదితరులు ఓటర్లను బెదిరిస్తూ వైసిపి కి ఓటు వేయాలని అడుగడుగునా ఇబ్బందులు పెట్టారన్నారు. ఎమ్మెల్యే ఆయన సోదరులు కూడా ఓటర్లను భయపెట్టి ఓటు వేయించుకోవాలనుకున్న అయితే ఓటర్లు మాత్రం ఎదురు తిరగడంతో ఏమి చేయలేని పరిస్థితి వారిలో నేలకొందన్నారు. ఎమ్మెల్యేని గెలిపించాలని కొందరు పోలీస్ సిబ్బంది పనికట్టుకొని పనిచేసిన వారి ఆటలు ఇక్కడ సాగలేదు అన్నారు. ఇక్కడ జరుగుతున్నారా చికంపై జిల్లా ఎస్పీకి ఉన్నతాధికారులకు డిఐజి కి సైతం విన్నవించామన్నారు. ఆరు గంటలకి కొన్ని పోలింగ్ బూతులు ఓటింగ్ అయిపోయిన తర్వాత అక్కడ సిబ్బందిని జరుగుతున్న ప్రాంతానికి తరలించాలని విన్నవించిన పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించి కేంద్ర బలగాలను రప్పిస్తే ఎస్పి మాధవరెడ్డి మాత్రం వైసీపీకి అనుకూలంగా పనిచేసే బలగాలను కూడా పంపించలేదని ఆయన విమర్శించారు. పట్టణ సీఐ డీఎస్పీలు టిడిపి నాయకులు పై రక్త గాయాలయ్యేలా దాడి చేశారని వారికి ఫలితం కూడా తొందరలోనే దక్కుతుందన్నారు. సీఐ సినిమా తరహాలో వాహనం దిగుతూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ మరోవైపు రౌడీషీటర్లను పోలింగ్ సరళి వైపు పంపుతూ ఎన్డీఏ అభ్యర్థులను ఓడించడానికి ప్రయత్నించిన వారి ఆటలు ఇక్కడ సాగలేదన్నారు. ఓటర్లంతా మేమున్నామంటూ తమకు అభయామిస్తామిస్తూ తమ ఓటుతోనే ఇటువంటి కుయుక్తులకు బుద్ధి చెప్పారన్నారు. పోలీస్ అధికారులు పూర్తిగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలు కాపాడుకోకపోతే తాను రోడ్ ఎక్కాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



2024 సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



అనంతపురం రూరల్ పంచాయతీ లోని పంచాయతీ కార్యాలయం పోలింగ్ స్టేషన్లో జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి అనంతపురం అర్బన్ నియోజకవర్గ కోర్ట్ రోడ్ పోలింగ్ స్టేషన్ లో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.



అనంత అర్బన్ నియోజకవర్గంలో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్



నల్లమాడ మండలంలో ఓటు హక్కు వినియోగించుకున్న పుట్టపర్తి వైకాపా అభ్యర్థి శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు

## కుటుంబ సమేతంగా ఓటు వేసిన జనసేన జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్...



అనంతపురం విద్య మేజర్ న్యూస్: రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి.సి. వరుణ్ పిలుపునిచ్చారు. సోమవారము రాంనగర్ లోని మదర్ తెరిసా ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్‌లో టి.సి.వరుణ్ కుటుంబ సభ్యులతో సహా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఆయన వెంట నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఉన్నారు.

## విజయం మాదే: మాజీ మంత్రి పరిటాల సునీత ధీమా







▸▸ మొదటి పేజీ తరువాయి

చాలా చోట్ల పోలింగ్ నెమ్మదిగా సాగింది. దీంతో ఆరు గంటల తర్వాత కూడా క్యూ లైన్ లలో భారీగా జనం కనిపించారు. రాప్తాడు మండలం, బండమీదపల్లి గ్రామంలో ఈవీఎంలు సరిగా పనిచేయక క్యూలైన్లలో ఉన్న ఓటర్ల పరిస్థితిని పరిశీలించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ముందుగా మహిళలకు అవకాశం కల్పించి వారు తొందరగా ఓటు హక్కు వినియోగించుకొనేలా అధికారులతో మాట్లాడారు. ఎంతమంది క్యూ లైన్ లో ఉన్నా వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని సునీత కోరారు. మొదటి నుంచి వైసీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతూ వస్తున్నారని... చివరకు పోలింగ్ రోజు కూడా వారి ఆగడాలు ఆగలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు ఒక స్పష్టమైన నిర్ణయంతో ఓటు వేశారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టంగా కనిపించిందని ఆమె అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలందరికీ ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..

# ప్రమాదంలో ప్రజారోగ్యం...



▸▸ మొదటి పేజీ తరువాయి

ఇదే పలు హొటళ్ల యాజమాన్యాలకు కాసుల వర్షం కురిపిస్తుంది. హొటల్ రంగంలో ప్రాఫిట్ గ్యారెంటీ కావడంతో ఉమ్మడి అనంత జిల్లాలో ఈ రంగం శరవేగంగా విస్తరిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదివేల వరకు హొటల్లు రెస్టారెంట్లు ఉన్నాయి. మరి వాటిలో ఎన్నింటికి లైసెన్సులు కలిగి ఉన్నాయన్నదే ప్రశ్నార్థకం.

### నియమ నిబంధనలు ఏం చెబుతున్నాయి..

ఫుడ్ సేఫ్టీ అధికారులు సిబ్బంది విషయానికొస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మంది జనాభాకు ఒకరు. పట్టణ ప్రాంతాల్లో 50 వేలమంది జనాభాకు ఒకరు ఉండాలి. ఆ విధంగా చూస్తే.. ఒక అనంతనగరంలోనే అయిదారు మంది ఆహార భద్రత అధికారులు ఉండాలి.

### కల్తీ ఆహారంపై కంట్రోల్ ఎక్కడ..?

అనేక హొటలలో అనుభవం లేని చెఫ్ లు, కుక్ లు మాస్టర్లుగా ఉన్నారు. ఏ వంటకానికి ఎంత మోతాదులో ఏయే పదార్థాలను కలపాలో సరిగ్గా తెలియని వారు కూడా వంటలు వండేస్తున్నారు. ఆహారం రుచి కథ దేవుడెరుగు.. చూసేందుకు ఆకర్షణీయంగా కనబడేందుకు అవసరానికి మించి రంగులు వాడేస్తున్నారు. ఇక అనేక హొటళ్ల విషయానికొస్తే ఉదయం చేసిన వాటినే నిల్వ ఉండడంతో మధ్యాహ్నం రాత్రిళ్ళు వేడి చేసి వడ్డించేస్తున్నారు. రాత్రి కూడా మిగిలితే ఆ మరుసటి రోజుకు వాడేస్తున్నా రు. (ఇక మాంసం, నూనె వాడకం సరే సరి. వీటి గురించి మరోసారి సుదీర్ఘంగా తెలుసుకుందాం.) ఫలితంగా ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది.

గుంతకల్లు, తాడిపత్రి, పుట్టపర్తి ధర్మవరం రాయదుర్గం కళ్యాణదుర్గం, హిందూపురం మున్సిపాలిటీల్లో కనీసం ఇద్దరు చొప్పున ఉండాల్సి ఉంటుంది.

### హొటల్ యాజమాన్యాలు వీటిని పాటిస్తున్నాయా..?

ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలకు లైసెన్స్ తప్పనిసరి. అన్ని రకాల అనుమతులు తీసుకోవాలి. తయారీదారులు కచ్చితంగా శిక్షణ పొంది ఉండాలి. ప్యాకింగ్ పై ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ట్రేడ్ మార్క్ తో పాటు ధర పరిమాణం తయారీ తేదీ, కాలం చెల్లె సమయం తప్పకుండా ముద్రించాలి. శుచి శుభ్రత ప్రామాణికం. మరి వీటిని అన్ని హొటళ్ల యాజమాన్యాలు పాటిస్తున్నాయా..?

### తూతూ మంత్రంగా దాడులు.. ఆమ్యామ్యాలతో అంతంత మాత్రంగా చర్యలు..

ఏదైనా అడిగితే సిబ్బంది కొరత అంటారు గానీ.. ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపక్రమిస్తే కల్తీ ఆహార నియంత్రణ పెద్ద సమస్య కాదన్నది మేధావుల వాదన.



ఔను.. ఒక అధికారి నిజాయితీగా తలుచుకుంటే ఏం జరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. మరి ఆ విధమైన చర్యలు ఉమ్మడి అనంత జిల్లాలో జరుగుతున్నాయా.. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నారు తప్ప.. ఎప్పుడు ఎక్కడ వరుస దాడులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. చర్యల విషయానికొస్తే ఆమ్యామ్యాలతో సరిపెడుతున్నారన్న ఆరోపణలు ఆహార భద్రత శాఖ ఏనాడో మూటగట్టుకుంది. ఇప్పటికైనా ఆ ఆరోపణలకు సమాధానం చెబుతూ వరస దాడులు నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడుతారని ఆశిద్దాం.



మందుబాబులకు తీరని ఆర్థిక ఇబ్బందులు

అంతా సిండికేట్....

బార్ కు వెళ్లాలంటే జేబులకు చిల్లు పడాల్సిందే

# అనంతపురం జిల్లా బార్ అండ్ రెస్టారెంట్లు.. అంతా సిండికేట్



**అనంతపురం డివిజన్‌లోని బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి మద్యం ధరలు పెంచేసి విక్రయిస్తున్నా, ఎక్సైజ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది. మందుబాబులకు ఆర్థిక ఇబ్బందులకు ప్రధాన కారకంగా మారింది. అసలే ఎన్నికల సీజన్ కావడంతో ఇష్టానుసారంగా మద్యం విక్రయాలు చేస్తున్నారు.** అనంతపురం, మేజర్ న్యూస్

అనంతపురం డివిజన్‌లో ఇష్టారాజ్యంగా ప్రైవేట్ బార్స్, ప్రభుత్వం వైన్స్ నిర్వహణ కొనసాగుతోంది. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయం చేస్తున్నారు.అనంతపురం నగరం లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులను మందు బాబులు నిలదీశారు. అనంతపూర్ జిల్లా బార్ రెస్టారెంట్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి మద్యం ధరలు పెంచేసి విక్రయిస్తున్నా, ఎక్సైజ్‌శాఖ అధికారులు. పట్టించుకోవడం లేదు. తీసుకోవడం విమర్శలకు తావిస్తున్నది. బీర్‌పై ఎంఆర్‌పీ కంటే ఎక్కువగా రూ.50, ఫుల్ బాటిల్‌పై రూ.180 నుంచి రూ.200 వరకు అమ్ముతున్నా పట్టించుకోవడం లేదు. దివాకర్ బార్ రెస్టారెంట్లో లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండడంపై మందుబాబుల నిలదీయగా, బార్ యజమానులు అంతా కలిసి నిర్ణయం తీసుకున్నారని వర్కర్లు చెబుతున్నారు గతంలో సింధూబారు దివాకర్ పై స్థానిక యువకులు ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఆ సమయంలో బార్ అండ్ రెస్టారెంట్ వైన్స్‌షాప్ నిర్వాహకులు రెచ్చిపోవడం గమనార్హం. 'ఎవ్వరికి ఎం త ఇవ్వాలో అంత ఇస్తున్నాం. ఎవ్వరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. మా ఇష్టం వచ్చిన ధరకు అమ్ముతాం' అని వారు బాహాటంగానే చెప్పారంటూ బాధితులు తెలిపారు. ఎన్నికల సమయం. అందుకే అధిక ధరలకు అమ్మడం పరిపాటిగా మారిందని స్థానికులు అంటున్నారు. యాజమానిని ఫోన్‌లో వివరణ కోరేందుకు యత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

### అక్రమ వ్యాపారానికి సహకారం

అనంతపురం బార్ అండ్ రెస్టారెంట్ ప్రభుత్వ వైన్స్‌షాపుల్లో ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు మద్యం అమ్మడంతో పాటు బెల్ట్‌షాపులను ప్రోత్సహించడం ఎక్కువైపోయింది. కొన్ని వైన్ షాపుల్లో లభించని మద్యంబ్రాండ్లు బెల్ట్‌షాపుల్లో దొరుకుతున్నాయి. మద్యం ప్రియులు ఇదేమని అడిగితే.. ఉన్న స్టాక్ మొత్తం బెల్ట్ షాపుల నిర్వాహకులు తీసుకెళ్లారని. మేమేం చేయాలని.. చెప్పడం విస్మయానికి గురి చేస్తున్నది. అనంతపూర్ డివిజన్ పరిధిలోని కొన్ని మండలాల నుంచి అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ నామమాత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్స్ షాపులు, బెల్ట్ షాపుల్లో తనిఖీలు చేయాల్సి వస్తే ముందస్తు సమాచారం ఇచ్చాకే.. అధికారులు అక్క డికి వెళ్తారని.. అంతా పకడ్బందీగా ఇల్లీగల్ వ్యాపారానికి సహకరిస్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

### ఫిర్యాదులు అందినా..

అనంతపూర్ జిల్లాలో సిండికెట్ మద్యం వ్యవహారం కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక మద్యం వ్యాపారి బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు సిండికేట్ చేసి ఈ వైన్స్‌లు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. సిండికేట్ కావడంతో ప్రతి మద్యం బాటిల్‌పై రూ.20 నుంచి రూ.50 వరకు అదనంగా దండుకుంటున్నారు. ఈ విషయమై గతంలో ఫిర్యాదులు అందినా అధికారులు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర స్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వచ్చి తనిఖీ చేసి తప్ప ఇక్కడి అధికారులతో అది సాధ్యం కాదని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే బార్ అండ్ రెస్టారెంట్ ప్రభుత్వ వైన్స్ దుకాణాలు లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి, సతీమణి శ్రీమతి డాక్టర్ ఉషారాణిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలతో పాటు క్యూ లైన్ లో నిలబడి ఎమ్మెల్యే దంపతులు ఓటు వేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అన్నది ఒక ఆయుధ మని ఈ ఆయుధాన్ని ఉపయోగించి మంచి చేసే వారిని ఎంచుకో వాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఓటు వేసిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర అసెంబ్లీ, పార్ల మెంటు ఎన్నికల కార్యక్రమంలో భాగంగా సోమవారం కదిరి పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ నజీము న్నిసా సాదిక్ లు తమ ఓటు హక్కును వినియో గించుకు న్నారు. 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరికి భారత రా జ్యాంగం ఫోటో హక్కు ను కల్పించిందని, ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు.

## ఓటు వేసిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి దంపతులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని నల్ల సింగయ్యగారి పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నందు ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి, దుద్దుకుంట అపర్ణరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. అనంత రం సిరా గుర్తు ను చూపడం జరిగింది. నియోజక వర్గ వ్యాప్తం గా ఉన్న ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును ఉప యోగించుకోవాలని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఓటర్లకు సూచించారు.

## పుట్టపర్తిలో ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి అభ్యర్థి

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని చిన్నపల్లి ఉన్నత పాఠశాల నందు పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు చిన్న పల్లి ఉన్నత పాఠశాల నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి పట్టణంలోని చిత్రావతి రహదారి లోపల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.



## జూన్ 9న అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయబోతున్నాం

- అర్బన్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు
- వైసీపీ నేతలు అక్కడక్కడ అలజడులు సృష్టించారు
- అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ వెల్లడి
- పోలింగ్ కేంద్రాలన్నింటినీ పరిశీలించిన దగ్గుపాటి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
అనంతపురం అర్బన్ నియోజక వర్గం ప్రజలు ఒక స్పష్టమైన తీర్పునిచ్చారని.. జూన్ 9వ తేదీన తాము అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయబోతున్నామని అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. రాప్తాడు మండలం బండమీద పల్లి లో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ ను ఆయన ఉదయం నుంచి సాయంత్రం వరకు దగ్గరుండి పరిశీలించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి అక్కడ ఓటింగ్ సరళిని పరిశీలించారు. చాలా చోట్ల సమస్యలు కనిపించడంతో వెంటనే రిటర్నింగ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. కొన్నిచోట్ల వైసిపి నేతల ఆగడాలను అడ్డుకున్నారు.



వాలంటీర్లు, వైసిపి నాయకులు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లిన సంఘటనలపై దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. సాయంత్రం వరకు ఆయన అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారని కచ్చితంగా తాము విజయం సాధించబోతున్నా మన్నారు. అయితే కొన్ని డివిజన్లలో వైసిపి నాయకులు దొంగ ఓట్లు వేశారని వీటిపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామని దగ్గుపాటి అన్నారు. ఏదేమైనప్పటికీ ప్రజలంతా ఉదయం నుంచి క్యూ లైన్ లలో నిలబడి ఓటు వేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రెవెన్యూ, పోలీస్ అధికారులు సహకరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హుస్సేన్ పురంలో ఇరువర్గాల దాడులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం హుస్సేన్ పురం హుస్సేన్ పురం గ్రామం నందు వైసిపి, టిడిపి ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని గాయపరచుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ స్టేషన్ నెంబర్ 251 లో ప్రజలు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి దాదిరెడ్డిపల్లి తండా ప్రజలు వస్తుంటే వైసిపి నాయకులు దారిలో నిలబడి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అడుగుతుండడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇలా ఓట్లు అడగడం ఇక్కడ కాదని వారించడంతో ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగి దాడి చేసుకున్నారు. వైసిపి కి చెందిన నవీన్ కు గాయపరిచారు, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి కారును కూడా అద్దాలు పగలగొట్టారు. తెలుగుదేశం పార్టీకి చెందిన బాబు రెడ్డి కి కూడా గాయపరిచినట్లు పేర్కొన్నారు. వీటికి కారణం పోలీసుల నిర్లక్ష్యమేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసుల సమక్షంలో పెద్ద ఎత్తున



దాడులు జరుగుతుంటే ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకుంటుంటే పోలీసులు నివారించలేదని గ్రామస్తులు ఆరోపించారు.

## ఓటు వేయడానికి వచ్చిన వృద్ధుడికి సహాయపడిన పోలీసులు..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నడవడానికి ఇబ్బందిపడుతూ



ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వాకర్ ద్వారా వచ్చిన వయో వృద్ధుడికి పోలీసులు సహాయపడ్డారు. తాడిపత్రి మండలం వీరాపురం పోలింగు కేంద్రానికి ఓటు వేసేందుకు ఓ వృద్ధుడికి సి.ఐ లక్ష్మికాంతరెడ్డి , పోలీసులు తోడ్పడ్డారు. వయో భారం వల్ల నడవలేని స్థితిలో వాకర్ పట్టుకుని ఓటు వేసేందుకు పోలింగు కేంద్రానికీ ఆ వృద్ధుడు వచ్చాడు. ఇది గమనించిన సి.ఐ వృద్ధుడిని ఓటు వేసిన అనంతరం కానిస్టేబుల్ ను పంపి సురక్షితంగా ఇంటికి చేర్చారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే స్థానానికి పోటి చేస్తున్న సీపీఐ,సీపీఎం,కాంగ్రెస్‌తో కూడిన ఇండియా కూటమి అభ్యర్థి సి.జాఫర్ సోమవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటు హక్కును నగరంలోని శ్రీకృష్ణదేవం ాయ నగర్ లోని పోలింగ్ కేంద్రం లో వినియోగించుకున్నారు. ఆయన మాట్లా డుతూ ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణి విచ్చలవిడిగా సాగిందని, వీటిని అరికట్టడం లో అధికారులు విఫలం చెందారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులను ఎన్నుకుంటునే ప్రజలకు న్యాయం జరగుతుందని ఆయన తెలిపారు.

## రూరల్ మండలంలో ప్రశాంతంగా పోలింగ్

- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 88 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో ఓటర్లు 84 వేల మంది ఉన్నారు. ఉదయం నుంచే రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కొన్ని గ్రామాలల్లో సాయంత్రం 6 గంటలు దాటినా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. వృద్దులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. పలు పోలింగ్ కేంద్రాలను ఆర్వో వసంతబాబు, మండల తహశీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీవో పుల్లయ్య తనిఖి చేశారు. కురుగుంటలోని పోలింగ్ కేంద్రానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేరుకుని ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేసి, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రజలు ఉదయం నుంచే క్యూలైన్లో బారులు తీరారు. సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ తన ఓటును బాలుర ఉన్నత పాఠశాలలో వినియోగించుకోగా, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉషశ్రీ చరణ్ తన ఓటు హక్కును పాలసముద్రం పోలింగ్ బూత్‌లో వినియోగించుకున్నారు. అయితే కలిగేరి పోలింగ్ బూత్‌లో కొద్ది సేపు ఇవిఎంలు కొద్ది సేపు మోరయించగా అధికారులు సరిచేయడం జరిగింది. తెలుగుదేశం హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బికే పార్థసారధి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఎన్నికల సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ బూదిలి పోలింగ్ బూత్‌తో పాటు ఇతర పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. వైకాపా అభ్యర్థి ఉషశ్రీ చరణ్ కూడా పోలింగ్ బూత్‌లను సందర్శించడం జరిగింది. ఈ ఎన్నికల్లో మహిళలు, యువత పెద్ద ఎత్తున తమ ఓటును వినియోగించుకోవడంతో భారీ ఎత్తున పోలింగ్ నమోదు కావడం జరిగింది. మండల వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిఐ సుబ్బరాయుడు తన సిబ్బందితో కలిసి పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

## చెదురు ముదురు సంఘటనలు మినహా

### ప్రశాంతంగా ఓటింగ్

**వినియోగించుకున్న మాజీఎమ్మెల్యేగోనుగుంట్ల, ఎమ్మెల్యేకేతిరెడ్డి.**



**ధర్మవరం మేజర్ న్యూస్** సార్వత్రిక ఎన్నికలు సోమవారంచెదురుముదురు సంఘటన లు మినహా ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 6గంటలకే ప్రజలు పోలింగ్ కేంద్రాలవద్ద బారులు తీరారు. ఎండ వేడిమికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఓటు వేయడానికి ప్రజలు బారులు తీరారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు లేకపోవడంతో అధికారులు, ప్రజలు కూడా చాలా ఇబ్బందులుపడ్డారు. పోలింగ్ కేం ద్రాల వద్ద కూటమిశ్రేణులు, వైసీపీ నాయకులు తమ అభ్యర్థులకు ఓట్లు వేయించడానికి ఎవరిప్రయత్నాలు వారు చేశారు. 225,227 ఈవీఎంలు నిదానంగా పనిచేయడంతో 5-30గంటలైన ఓటర్లు బారులు తీరారు. దీంతో ఓటింగ్ సరిళి ఆలస్యంగా సాగింది. అదేవిధంగా లక్ష్మీనగర్ లో కూడా ఈవీఎంలు సక్రమంగా పనిచేయక పోవడంతో అక్కడ కూడా ఓటింగ్ ఆలస్యంగా జరిగింది. దీంతో ఓటర్లు క్యూలో ఉంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 27వవార్డులో 232 పోలింగ్ బూత్లో ఓటర్లు, పోలింగ్ సిబ్బంది మధ్య తోపులాట జరిగింది. వృద్ధులను, వికలాం గులను ఆటోలు, ద్విచక్రవాహనాలలో పిలుచుకుని వచ్చి ఓటు వేయిస్తున్నారు. కొన్ని చోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ నాయకులు ఓటర్లను ప్రలోభాలకుగురిచేస్తుండగా ఈ విషయం తెలుసుకున్న సీఐలు సుబ్రమణ్యం, అశోక్కుమార్లు సిబ్బందితో వెళ్లి అక్కడి నుండి పంపించారు. పోలింగ్ కేంద్రాలను ఆదనపు ఎస్పీ రాహుల్దేవ్ సింగ్ తనిఖీలు చేపట్టి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసులకు ఆదేశించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలలో కూటమిశ్రేణులు, వైసీపీ ఏజెంట్ల మధ్య చిన్నచిన్న గొడవలు జరిగాయి. మొదటగా ఓటు హక్కును వినియోగిం చుకోవ డానికిప్రజలు బారులు తీరారు. మద్యాహ్నం 1గంటవరకు మందకొడిగా సాగింది. ఆ తరువాత ఓటింగ్ పుంజుకుంది. సార్వత్రిక ఎన్నికల సం దర్భంగా పట్టణంలో దుకాణాలు బంద్ చేశారు. దీంతో పట్టణమంతా నిర్మాణుష్యంగా మారింది. డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఐలు సుబ్రమణ్యం, ఆశోక్ కుమార్, ఎస్ఐ శ్రీనివాస్ పోలింగ్ కేంద్రాల వద్ద గట్టిపోలీస్బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిలు,కూటమీ బీజేపీ అభ్యర్థి సత్యకుమార్యాదవ్ పోలింగ్ కేంద్రాల వద్ద పర్యవేక్షించారు. ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల: -పట్టణంలోని 243 పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్య నారాయణ, 201పోలింగ్ కేం ద్రంలో ఎమ్మెల్యే కేతిరెడ్డివెంకటరామిరెడ్డి, 219 పోలింగ్ కేంద్రంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, 193 పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంగన ఆశ్వర్థనారాయణ తన కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**-బత్తలపల్లి లో83% పోలింగ్ నమోదు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి మండల వ్యాప్తంగా 42 పోలింగ్ కేంద్రాల్లో సార్వత్రిక ఎన్నికలు ఉదయం ఏడు గంటలకే మొదలయ్యాయి. ఓటర్లు ఉదయం 6 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం మొదలుపెట్టారు. ఓటర్లు 1:00 వరకు భారీగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు మధ్యాహ్నం నుండి 6 గంటల వరకు పోలింగ్ నెమ్మదిగా సాగింది. ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ బత్తలపల్లి లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

లిబత్తలపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కూటమి అభ్యర్థి సత్యకుమార్ . మండలంలోని నల్ల బోయినపల్లి , డి చెర్లోపల్లి గ్రామంలో ఈవీఎం మురాయించటంతో రాత్రి ఏడు వరకు పోలింగ్ మండల వ్యాప్తంగా 37657మంది ఓటర్లు ఉండగా 27201 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా పోలీస్ వారు బందోబస్తు నిర్వహించారు.

## వృద్ధులతో ఓటు వేయించిన సర్పంచ్



**తాడిమర్రి మేజర్ న్యూస్:** తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామంలో సర్పంచ్ భూషణ్ వృద్ధురాలిని వీల్ చైర్ లో తీసుకు వచ్చి ఓటు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటు హక్కు వీయోగించుకున్నారని అన్నారు.

### అధికార పార్టీకి

## అంటకాగిన ధర్మవరం పోలీసులు

**-ప్రతిపక్షాలపై కర్రపెత్తనం**

**-అభ్యర్థి సత్యకుమార్ కలిసి బూత్లోకివెళ్లాడని టీడీపీ నాయకుడిపై పోలీసుల జులుం**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరంలో పోలీసు ఉన్నతాధికారి అధికార పార్టీకి అనుకూలం గా ప్రతిపక్షాలపై విరుచుకుపడుతూ లాఠీలకు పనిచెప్పుతూ భయోత్పాతానికి గురిచేస్తున్నారు. వైసీపీకి అనుకూలంగా ఏకపక్షంగా ఓటింగ్ సరళిని చేయడమే లక్ష్యంగా ఆ ఉన్నతా ధికారిప్రతిపక్షాల నాయకులు, కార్యకర్తలను టార్గెట్గా చేసుకుని భయాందోళనకు గురిచేయడ మే కాకుండా తీవ్రంగా కొడుతూ ఇబ్బందులకు గురిచేశారు. 27,28,29 వార్డులలో బీజేపీ అభ్యర్థి సత్యకుమార్యాదవ్ పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తుండగా అతని వెంట ఉన్నారన్న నేపం తో టీడీపీ కార్యకర్తను ఏకంగా ఉన్నతాధికారే కొట్టడంతో కాళ్లు, చేతులు వాపులు వచ్చి నడవలేని పరిస్థితి ఏర్పడింది. అదే సెంటర్లోకి అధికార పార్టీఅభ్యర్థి వచ్చినప్పుడు అతని వెంట 30 మంది దాకా రౌడీలు వచ్చి భయభ్రాంతులకు గురిచేసినపట్టించుకోని ఆ అదికారి ప్రతిపక్షాలపై విరుచుకుపడటం ఏమిటని ఎన్డీఏమిత్రపక్షాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఉన్నతాధికారి తీరుకు నిరసనగా టీడీపీనా యకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అయితే సీఐ అశోక్ కుమార్ అక్కడికి చేరుకుని నచ్చజెప్పడంతో పరిస్థితి సద్దుమ నిగింది.

### పోలింగ్ బూత్‌లను

## పరిశీలించిన జనసేన, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు పోలింగ్ బూత్లను ఎన్డీఏ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు ఇరువురు కూడా పట్టణంలో జరుగుతున్న ఎన్నికలను పలు బూతులకు వెళ్లి పరిశీలించారు. పోలింగ్ బూత్ కేంద్రాలలో ఓటర్లు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అని తెలుపుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని అదేవిధంగా తమ ఓటును నిర్భయంగా వినియో గించు కోవాలని తెలుపుతూ ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంధ్యారాగవ, జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యామ్, కుమార్, కోటికి రామంజి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### అధిక సంఖ్యలో

## మహిళా ఓటర్లు పాల్గొనడం శుభదాయకం

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగనాథ నారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నాటి ఎన్నికల్లో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓట్లను సద్వినియోగం చేసుకోవడం శుభదాయకమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వత్థనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని నేసేపేట 193 పోలింగ్ బూత్ కేంద్రంలో తమ ఓట్లను వేసి సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేస్తూ అక్కడక్కడ వైసిపి నాయకులు యొక్క దాడులు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. పోలీసులు కూడా ఓటర్లకు సహాయ సహకారాలు అందించడంలో వారు సఫలీకతురు అయినారని తెలిపారు. కానీ ఓటర్ల వద్ద కనీస సౌకర్యంతో పాటు తాగునీరు లేకపోవడం పట్ల ఓటర్లు ఎన్నో ఇక్కట్లకు ఎదురు కావడం జరిగిందని తెలిపారు. అధికారులు ముందస్తు చర్యలుగా మరింత చర్యలు చేపట్టి ఉంటే చాలా బాగుండేదని వారు తెలిపారు. ఓట్లు వేసిన వారిలో అభ్యర్థి రంగనాయక నారాయణ భార్య అనూష, కుమారుడు ఆర్.వి వర్ధ గణేష్ కూడా ఉన్నారు.



## నల్లమాడలో ప్రశాంతంగా పోలింగ్

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో చిన్నచిన్న సంఘ టనలు మినహా ఎన్ని కల ప్రశాంతంగా జరిగాయి. మండలంలో వైయస్సార్ సిపి పుట్టపర్తి నియోజ కవర్గ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సొంత గ్రామం నల్ల సింగయ్య గారి పల్లి లో కుటుంబ సభ్యులతో ఓటు హక్కును ఉదయాన్నే వినియోగిం చుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లు 33 వేల 733 ఉన్నారు. ఇందులో పురుషులు 16,854 మంది కాగా, మహి ళలు 16,878 ఉన్నారు. మండల వ్యాప్తంగా 39 పోలింగ్ బూతులు ఉన్నాయి. చిన్న చిన్న సంఘటన మినహా ఎన్నికల ప్రశాంతంగా ముగిశాయి. ఎమ్మెల్యే సొంత గ్రామంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని గ్రామంలో రాకుండా అడ్డుకున్నట్లు తెదేపా నాయకులు పేర్కొంటున్నారు. అదేవిధంగా చౌటుకుంటపల్లిలో తెదేపా, వైఎస్ఆర్సిపి నాయకులు ఘర్షణకు దిగడంతో స్పెషల్ పార్టీ పోలీసులు రంగంలోకి దిగడంతో ఇరువ ర్గాలను చెదరగొట్టారు. అదేవిధంగా రెడ్డిపల్లి లో ఉదయం చిన్నపా టి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మరి కొన్ని పోలింగ్ బూత్ లో చిన్నచిన్న గొడవలు జరగడంతో పోలీసులు వాటిని సరిదిద్ది ఎన్ని కల ప్రశాంతంగా కొనసాగే సాయంత్రం 6 గంటల సమయానికి 75 శాతం పోలింగ్ నమోదైనట్లు అధి కారులు అందించిన సమాచారం గా ఉంది. పూర్తి సమాచారం అందాల్సి ఉంది ఎన్ని కలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు, నాయకులు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువకుడు మృతి..

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని రైలు కిందపడి మండల కేంద్రానికి చెందిన మనోహర్(25) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతుడికి అంగవై కల్యం (కళ్ళు సరిగా కనిపించవు). ప్రస్తుతం అనంతపురం బ్యాంకు ఉద్యోగి పనిచేస్తున్నా డు. ఇటీవలే తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అప్ప టినుండి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న మనోహర్ కూడా మృతి చెందడంతో కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది. మృతికి గల కారణాలు రైల్వే పోలీసులు విచారణలో తేలాల్సి ఉంది.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవంతంగా పిడబ్ల్యుడి సేవలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నియోజకవర్గ గంలో పరిధిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పిడబ్ల్యుడి (వికలత్వం కలిగిన వారికి)సేవలను సాయి ట్రస్టు గత మూడు సార్లు జరిగిన ఎన్నికలలో నిర్వహిస్తున్నారు. సాయి ట్రస్ట్ ద్వారా దాదాపు నూరు మంది స్వచ్ఛంద సేవకులు వారి కొరకు ఏర్పాటుచేసిన వాహనాల్లో ఎన్నికల బూతు వరకు తరలించి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేశారు. అనంతపురం నియోజకవర్గ పరిధిలో దాదాపు 2895 మంది శారీరిక మానసిక దివ్యాంగులు మూగ చెవిటి అందులో వృద్ధులు గుర్తించి వారికి సంబంధించిన వివరాలను సాయి ట్రస్ట్ వారు వారికి అందజేశారు. లిప్రతి సాయి స్వచ్ఛంద సేవకుడు.. 25 నుండి 30 మంది వివిధ వర్గాలకు చెందిన దివ్యాంగులకు సహాయ సహకారం అందించారని, అందులో అందుల కొరకు బ్రెయిలీ లిపిలో వారి యొక్క వివరాలను ఒక్కొక్క అందునికి విడివిడిగా ఏర్పాటు చేశారు. దాదాపు 1500 మందికి పైగా వ్యక్తులకు డబ్ల్యూ డి సేవలను సాయి ట్రస్ట్ తరఫున అందజేశామని ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.

## మండలంలో పోలింగ్ ప్రశాంతం

తనకల్లు ,మేజర్ న్యూస్ : మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లు 40654 ఓట్లు పురుషులు 20వేల 152 మంది కాగా మహిళలు 20వేల 501 ఉన్నారు. ఒక జెండర్ మండల వ్యా ప్తంగా 47 పోలింగ్ బూ తులలో ఓటర్లు తమ ఓటర్ హక్కును వినియోగించుకున్నారు. రెండు చోట్ల చిన్నచిన్న గొడవలు జరగడంతో పోలీసులు వాటిని సరిదిద్ది ఎన్నికల ప్రశాంతంగా కొనసాగేలా చూశారు. సాయంత్రం 6 గంటల సమయానికి 72 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన మహిళా ఓటర్లు - ఓటు వేసేందుకు ఉత్సాహం చూపిన నూతన ఓటర్లు
- ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే తో పాటు టిడిపి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు..
- చేదుల మదురు సంఘటన మినహా పోలింగ్ ప్రశాంతం -భారీగా నమోదైన ఓటింగ్ శాతం..





**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గంతో పాటు 6 మండలాల్లో సోమ వారం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కదిరి పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగిం చేందుకు పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని, తమ ఓటును వినియో గించుకోవడం జరిగింది. కదిరి పట్ట ణంలో ఉదయం 6:30 కి పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు ,పురుషులు చేరుకొని వేచి ఉండి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూ లైన్ లో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియో గించుకోవడం జరి గింది. ప్రతి పోలింగ్ కేంద్రం ఓటర్లతో నిండి పోయింది. ఓటర్లతో పాటు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి డాక్టర్ పివి ఉషారాణి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, యశోద దేవి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ఓటు వేసి, ప్రతి ఒక్కరు ఓటు వేసి రాజ్యాంగం కల్పించిన హక్కును సద్విని యోగం చేసుకోవాలని ఓటర్లకు పిలుపు నివ్వడం జరిగింది. ఎన్నడూ లేనంతగా సోమవారం ఎన్నికల పోలింగ్లో ఓటర్లు పాల్గొని ఓటర్లు వేసినట్లు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో ఓటింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

నియో జకవర్గ వ్యాప్తంగా 281 బూతులలో పోలింగ్ ప్రక్రియ కొనసాగినట్లు ఆర్వో వంశీకృష్ణ తెలిపారు. తలుపుల మండలం ఓబుల్ రెడ్డి పల్లి బూతు నందు వైసిపి టిడిపి నాయకులు, వైసిపి నాయకులు ఘర్షణ పడి సీసీ కెమెరాలు ధ్వంసం చేసినట్లు తెలిసింది. తనకల్లు మండలంలోని ఓ తండాలో ని బూతు నందు వైసిపికి ఓటు వేయాలని వాటి ఓపిఓ సూచించడం నీ పసిగట్టిన టిడిపి నాయకులు అధికా రిని విధులు నుండి తప్పించాలని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున డిమాండ్ చేయడంతో వివో తొలగించడం జరిగిందని నాయ కులకు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ళ నాయకులు మధ్య చిన్నపాటి ఘర్షణ తలెత్తడంతో అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది గొడవను సద్దుమణి గించారు. ఆపై ఎక్కడ చిన్నపాటి ఘర్షణ లేకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసినట్లు అధికారులు తెలిపారు. కదిరే డి.ఎస్.పి శ్రీలత, పుల్లయ్యలు, పోలీసులు పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా మూసేలా చేపట్టారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన పోలింగ్ కార్యక్రమంలో 67.92 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది.

అలాగే పోలింగ్ కేంద్రాలలో పెద్ద ఎత్తున క్యూలు ఉండడంతో క్యూలో వేచి ఉన్న వినియోగించుకొనేంతవరకు పోలింగ్ను అధికారులు నిర్వహించారు. అలాగే నూతనంగా ఓటు కలిగిన యువతీ యువకులు ఓటు వేసి హర్షం వ్యక్తం చేశారు.

జిల్లాలో కదిరి నియోజకవర్గంలోని అత్యధిక ఓటర్లు ఉం డడంతో పాటు.. కదిరి నియోజక వర్గం లోని అధిక శాతం పోలింగ్ నమోదు కావడం జరి గిందని రాజకీయ పార్టీల నాయకులు పేర్కొ న్నారు. ఏమైనా సోమ వారం జరిగిన ఎన్ని కల ప్రక్రియ ప్రశాం తంగా ముగి యడంతో అధికారులతో పాటు రాజకీయ పార్టీల నాయకుడు సైతం హర్షం వ్యక్తం చేశారు.

## ముగిసిన పోలింగ్..

### - 88 శాతం నమోదు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. మండల వ్యాప్తంగా 88 ఓటింగ్ శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారి రవి కుమార్ తెలిపారు. ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పీ.కొత్త పల్లి బూత్ లో టీడీపి, వైఎస్ఆర్సీపీ నాయకులు మధ్య వాగ్వా దం చోటుచే సుకుంది. మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా అధికారులు చూసుకున్నారు. మహిళలు, పురుషులు, యువతి ,యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి, పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా యస్ ఐ లింగన్న పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.



## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..

### - పాత కక్షలతో వ్యక్తికి కత్తిపోట్లు..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా 42 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఒకటి, రెండు గ్రామాల్లో చెదురు,మదురు ఘట నలు మినహా మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగి సిందని సంబంధిత ఎన్నికల అధికారులు తెలిపారు. ఉదయం నుండి పోలింగ్ కేంద్రా ల వద్ద మహిళలు, పురుషులు బారులు తీరి, ఎండను సైతం లెక్క చేయక తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. కొన్ని పోలింగ్ స్టేషన్లో ఈవీఎంలు మొరాయించడంతో చిన్న చిన్న, సాంకేతిక సమ స్యలు ఎదురైన సమస్యను అధికారులు గుర్తించి వెంటనే స్పందిస్తూ సర్దుబాటు చేశారు. మండలంలోని కుసుమ వారి పల్లి గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో, డీలర్ ఇంద్రప్పను ఆ గ్రామా నికి చెందిన మరొక వ్యక్తి కత్తితో పొడిచి గాయపరిచాడు. బాధి తున్ని వెంటనే మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మండలంలో సోమవారం సాయం త్రం 6 గంటల లోపు 80 శాతం పోలింగ్ నమోదయినట్లు అధికారులు వెల్లడిం చారు. మహిళలు, పురుషులు, యువతి ,యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి, పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. ఎలాంటి సంఘటనలు జరక్కుండా, ఎన్నికల అధికారులు, పోలీ సులు ముందు జాగ్ర త్తగా చర్యలు చేప ట్టారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత కూడా ఓటర్లు క్యూలో ఉన్నందున ఇంకా పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# టిడిపి, వైసిపి నాయకుల పరస్పర రాళ్ల దాడులు

- ఉద్రిక్తత వాతావరణంలో పోలింగ్ - రాళ్ల దాడిలో వాహనాల ధ్వంసం
- పోలీసులకు గాయాలు - పోలీసుల వలయంలో పోలింగ్ కేంద్రాలు
- ఇరువురు ఎమ్మెల్యే అభ్యర్థుల హౌస్ అరెస్ట్

తాడిపత్రి మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాయలసీమలోని అత్యంత సమస్యాత్మక ప్రాంతమైన తాడిపత్రిలో సోమవారం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఓవైపు పోలింగ్ కొనసాగుతున్న వేళ తాడిపత్రి పట్టణ వాతావరణం రణరంగంగా మారింది. వైసిపి టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది లి. లి టిడిపి,వైసిపి నాయకుల పరస్పర రాళ్లదాడులులిలి ఓం శాంతినగర్లో టిడిపి, వైసిపి నాయకుల పరస్పర రాళ్లదాడులు జరిగాయి. టిడిపి ఎమ్మెల్యే అస్మత్ రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇరువురు ఒకరికొకరు ఎదురుపడటంతో ఇరు వర్గాలు కేకలు వేసుకుంటూ ఒకరిపై ఒకరు రాళ్ల దాడులకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అలాగే ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడితో బీభత్సం సృష్టించారు. రాళ్ల దాడిలో ఇద్దరు పోలీసులకు,స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.అలాగే ఇరు వర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. ఒకసారిగా రాళ్లురువుకోవడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు. రాళ్ల దాడి జరిగిన 9వ వార్డ్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు కు ఎలాంటి సమస్యాత్మక వాతావరణం ఏర్పడకుండా పోలీసుల చొరవతో ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

### రాళ్ల దాడిలో వాహనాల ధ్వంసం

ఈ రాళ్ల దాడిలో టిడిపి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి వాహనం అద్దాలు ధ్వంసం అయ్యాయి. అలాగే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వాహనంతో మరో 3 వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న జిల్లాఎస్పీ అమిత్ బర్దర్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతరం ఎమ్మెల్యే




కేతిరెడ్డి పెద్దారెడ్డిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టణంలో ప్రశాంత వాతావరణ నెలకొల్పడానికి పలుచోట్ల జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొనిఎన్నికల అధికారి నిబంధనలు మేరకు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెతిరెడ్డి పెద్దారెడ్డిని, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని ఇరువురిని హౌస్ అరెస్టు చేశారు.

### 75.4 శాతం పోలింగ్

రాత్రి 7:30 సమయానికి 75.4 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అలాగే ఈవీఎం మిషన్లో మురాయించడంతో ఈ పోలింగ్ సమయం రాత్రి 11 వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు.సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి రామకృష్ణ, డీఎస్పీ గంగయ్య, సిఐలు రామకృష్ణారెడ్డి, మురళీకృష్ణ, ఎస్సైలు గట్టి పోలీసు బందోబస్తు మధ్య ప్రజలకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి స్వేచ్ఛ కల్పించారు.



## రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయం

- పోలింగ్ సరళినే నిదర్శనం
- మీడియాతో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్



కదిరి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో కదిరి నియోజక వర్గం తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ ప్రభంజనం సృష్టిం చ్చిన ట్లు కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. సోమ వారం పట్టణంలోని ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ముందుగా ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించిన అన్ని పార్టీల నాయకులు, ఓటర్లతోపాటు అధికారులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకవైపు ఎండలు మండుతున్న పెద్ద ఎత్తున జనం బారులు తీరి గంటల తరబడి వేచి ఉండి జగనన్నపై అభి మానంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. జగనన్న అందించిన సంక్షేమం ద్వారా లబ్ధి పొందిన ప్రతి మహిళ ఓటు వేయడానికి ఆసక్తి చూపారనడానికి సోమవారం జరిగిన ఓటింగ్ శాతమే నిదర్శ నమన్నారు. నిరుపేదలకు మంచి చేస్తే వారు మరింత ఆదరిస్తారు అన్న నిజాన్ని జగనన్న చేసి చూపించా రన్నారు. కూటమి సభ్యుల మోసాలను పసిగట్టిన రాష్ట్ర ప్రజలు ఓటుతోనే వారికి తగిన బుద్ధి చెప్పినట్లు స్పష్టమవు తోందన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్.మురళీధర్



అనంతపురం మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్ తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ముందుగా ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించిన అన్ని పార్టీల నాయకులు, ఓటర్లతోపాటు అధికారులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పామిడిలో ప్రశాంతంగా పోలింగ్

- అరగంట పాటు మొరాయించిన ఎంపీ ఈవీఎం
- గంటపాటు నిలిచిపోయిన ఓటింగ్
- ఇబ్బందులకు గురైన ఓటర్లు

అనంతపురం మేజర్ న్యూస్ : పామిడి పట్టణంతో పాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో సోమవారం ఓటిం గ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 52 పోలింగ్ బూతులకు గాను 48053 ఓట్లు ఉన్నాయి. దాదాపు 75శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు. పట్టణంలోని 1వ వార్డు పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. అలాగే పంచాయతీ కార్యాలయంలోని 231వ పోలింగ్ కేంద్రంలో ఎంపీ ఓటింగ్ నమూనా యంత్రం సాంకేతికలోపంతో గంటకు పైగా ఓటింగ్ నిలిచిపోయింది. దీం తో ఓటర్లు బారులుదీరారు. అసౌకర్యాలతో ఓటర్లు తీవ్ర ఇబ్బం దులకు గురయ్యారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగనీ యకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదవ వార్డు పాఠశాలలో ఓటింగ్ కోసం వ చ్చిన మహిళా ఓటర్లు ఎండలోనే గంటల తరబడి నిలబడాల్సి వచ్చింది. ఇలా ఓటర్లకు అవసరమైన తాగునీరు, నీడను సైతం అధికారులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని ఓటర్లు మండిపడ్డారు. పంచాయతీ కార్యాలయంలో చంటిబిడ్డతో ఓటరు చాకలి విజయలక్ష్మి తన ఓటును వినియోగిం చుకుంది. అలాగే టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వికలాంగుడు రమణరావు వీల్చైర్పై వెళ్లి తమ ఓటును వేశారు. అదేవిధంగా మరో వికలాంగుడు షేక్షావలి తన ఓటును వినియో గించుకునేందుకు తమ్ముకు దూద్వలి ఎత్తుకొని వెళ్లి ఓటు వేయించారు. చంటిబిడ్డ లతో దంపతులు వచ్చి తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఇలా ఎన్నో రకాలుగా ఓటర్లు తమ ఇబ్బందులను సైతం లెక్కజేయక ఓటింగ్లో లో పాల్గొనడంపై ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం



## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

- జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిందని, నాయ కులు, ప్రజా ప్రతిని ధులు, ఓటర్లు, సిబ్బంది సహాయ సహకారాలతో ప్రశాంతంగా పోలింగ్ కార్యక్రమం ముగిసినట్లు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పార్లమెంటు, శాసనసభ ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జిల్లాలోని ఓటర్లంతా వినియోగించుకున్నారని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మూడు పోలింగ్ కేంద్రాలలో కొనసా గుతున్న ఎన్నికల ప్రక్రియను, బందో బస్తును ఎస్పీ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గట్టి పోలీస్ బందోబస్తు, సమ స్యాత్మక కేంద్రాలలో ప్రత్యేక నిఘా, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. చెదురు మొద లు సంఘటనలు మినహా జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో సిఐ యతేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మవరం నియోజక వర్గంలో ప్రశాంతంగా ఓటింగ్















## నియోజకవర్గంలో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు

-పలు గ్రామాల్లో పెరిగిన పోలింగ్ శాతం.



**కుందుర్పి, మేజర్ న్యూస్** సోమవారంజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి.గతం కంటే గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెరిగింది.నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం కుందుర్పి, కంబదూరు,సెట్టూరు బ్రహసముద్రం మండలాల్లో చదురుమదటి సంఘటనలు మినహాయించి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలో కుందుర్పిలో 182 బూత్ లో ఈవీఎం నిర్వహించడంతో 30 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఆదివారం రాత్రి నియోజకవర్గంలో వర్షం పడడంతో సోమవారం నాడు ప్రజలు ఓటు హక్కు లేని పోవడానికి చల్లని వాతావరం నెలకొంది. నియోజకవర్గంలో 230785 మందిఓటర్లు ఉండగా అందులో 1,6632 మంది ఓటు వినియోగించుకున్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా 67% పోలింగ్దాటింది.నియోజకవర్గ పరిధిలో 114356 పురుష ఓటర్లు ఉండగా, 80325 మందిఓటు వేయగా, 70.24శాతం ,116422 మహిళఓటర్లు ఉండగా 85994 ఓటువేయగా 73.86 శాతంచేరుకొంది. చిత్తూరు మండల వ్యాప్తంగా 70% పోలింగ్ కాక కుందుర్పిలో 849 జరిగింది నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పోలింగ్ సమయం దాటినప్పటికీ పొడుగు కేంద్రాల వద్ద ఓటర్లు బాలు తీయడంతో పోలింగ్ నిర్వహించారు. ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా మండలాల ఎన్నికల అధికారులు ఆఫీసర్లు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ఎన్నికల ప్రచారానికి తగినంత సమయంతో పాటు,ఓటర్ తన ఓటు వినియోగించుకోవడంపై అటు ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు అవగాహన కల్పించడం వల్ల పోలింగ్ శాతం పెరిగిందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### డబ్బులు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో

## ఓటర్లు ఎమ్మెల్యే అభ్యర్థులను కొడతారు..

– సామాన్య మానవుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడే ప్రసక్తే లేదు – – ఎన్నికల ధన ప్రవాహంపై త్వరలో సుప్రీంకోర్టులో కేసు వేస్తాం – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు ఇవ్వకపోతే ఎమ్మెల్యే అభ్యర్థులను ఇళ్ల వద్దకు వెళ్లి కొట్టే పరిస్థితులు ఏర్పడతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఆయన అనంతపురము నగరంలోని ఉమా నగర్‌లో ఉన్న మొరార్జీ నగర ప్రాథమిక పాఠశాల,పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో అభ్యర్థులు ఇంటి దగ్గరకు ఓటర్లు వచ్చి డబ్బులు ఇవ్వాలని అభ్యర్థులను తిడుతూ శాపనార్థా లు పెట్టడం చూస్తుంటే ఏ స్థాయికి ప్రజాస్వామ్యం దిగజారిందోనని అనిపిస్తుంది అన్నారు. ఇంత పెద్ద ఎత్తున వందల వేల కోట్ల రూపాయలు ఒక ఆంధ్రప్రదేశ్ 26 జిల్లాలో దాదా పదవేల కోట్లు ఖర్చు పెట్టారని చెప్పడం జరుగుతుందన్నారు. సామాన్య మానవుడు అభ్యర్థిగా నిలబడే ప్రసక్తే లేదన్నారు. డబ్బు చుట్టూ ఎన్నికలు జరుగుతున్నాయి అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధ్వానమైన పరిపాలన చేయడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర పరిపాలనలు రివర్స్ గేర్ లో నడుస్తుంటే అదే రివర్స్లో ఓటర్లు కూడా తెగించి అభ్యర్థుల దగ్గర డబ్బులు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో డబ్బు ఇవ్వకపోతే అభ్యర్థులను ఓటర్లు కొట్టే పరిస్థితి వస్తుందన్నారు. ఈ విషయంపై ఒక పార్టీ అని కాదు అన్ని పార్టీల నాయకులు ఆలోచించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం విశ్వగురువు పెద్ద మాటలు చెప్పడం జరుగుతోందన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగై ధనస్వామ్యం నడుస్తోందన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి మతాలను రెచ్చగొడుతూ నీచస్థితికి దిగజారడం చూస్తున్నమన్నారు. ఇంత జరుగుతుంటే ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని ఆయన ప్రశ్నిం చారు. బహిరంగంగా మతాల గురించి డబ్బులు పంపిణీ చేస్తుంటే ఎన్నికల కమిషన్ ఏమి పట్టించు కోనట్లు వ్యవహరిస్తున్నారు. మాలాంటి పార్టీలు బ్యానర్లు కట్టుకుంటే తీసేస్తారు, ర్యాలీలు నిర్వహిస్తుంటే సమయం అయిపోయిందని బలవం తంగా అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డబ్బులు పంపిణలో ఎన్నికల కమిషన్ వాటా పొందుతున్నారు అన్న అనుమానం వస్తుందన్నారు. దీనికి ఎన్నికల కమిషన్ పోలీసులు అవసరమా అని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాలపై ఎన్నికల కమిషన్ పూర్తి విఫలమైందని తెలిపారు. వీటన్నిటి పైన సుప్రీంకోర్టులో కేసులు వేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా న్యాయం జరగదన్న ఉద్దేశంతోనే సుప్రీంకోర్టు ద్వారా న్యాయం పొందాలని భావిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జగదీష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు పాల్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున, ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి పి నారాయణస్వామి, ఏఐ టి యు సి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## అనంత పార్లమెంట్ పరిధిలో ఎన్నికల సరళిని పరిశీలించిన చీఫ్ ఎలక్షన్ ఏజెంట్

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం పార్లమెంటు టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ తరపున చీఫ్ ఎలక్షన్ ఏజెంట్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య పార్లమెంట్ పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికల సరళిని పరిశీలించారు. ముందుగా సింగనమల, అనంతపురం, రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్నికలు ఏ విధంగా జరుగుతున్నాయి అని ఈశ్వరయ్య క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఆయన వెంట రాయదుర్గం జనసేన ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి , కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త బాల్యం రాజేష్ , నరసయ్య, రంజిత్ , దావూద్ ఎన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఆలూరు సాంబశివారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : పుట్లూరు, యల్లనూరు, బుక్కరాయ సముద్రం, శింగనమల, గార్లదిన్నె మండలాల వ్యాప్తంగా పోలింగ్ బూతులలో పోలింగ్ సరళిని ఆలూరు సాంబ శివారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితరులు సోమవారం పరిశీలించారు.

## కూడేరులో ఎన్నికలు ప్రశాంతం...

### - క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలను పర్యవేక్షించిన సీఐ శివరాముడు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల వ్యాప్తంగా 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు క్షేత్రస్థాయిలో మండల వ్యాప్తంగా పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అందులో భాగంగా సోమవారం తన సిబ్బందితో కూడేరు, మరుట్ల, జల్లిపల్లి, ఇప్పేరు, కలగల్లు, కరుట్లపల్లి తదితర గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా పర్యటించారు. ఎన్నికల సరళిని పరిశీలిస్తూ... ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని శివరాముడు విజ్ఞప్తి చేశారు.



**2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న సోషల్ రిఫార్మర్, సామాజిక సేవా తత్పరులు కేయండి అలీ ఖాన్**

# ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

## - అగళి మండలంలో 75 శాతం పోలింగ్

అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆగలి మండలంలో 31 పోలింగ్ బూతులు ఉండగా మండల వ్యాప్తంగా 26906 మంది ఓటర్లు ఉండగా రాత్రి 9 గంటలకు కడపటి వార్త సమాచారం మేరకు మండల వ్యాప్తంగా 75శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇనగలూరు, హెచ్చి హళ్లి, కోడి పల్లి తదితర పంచాయతీలో రాత్రి 9 గంటలైనా ఓటర్లు బారులు తీరారు. పంచాయతీల వారీగా పోలింగ్ శాతం ఈ క్రింది విధంగా ఉంది.

కొమరేపల్లి పంచాయతీలో 132 పోలింగ్ బూత్ లో 627 మంది ఓటర్లకు గాను 586 మంది ఓటు వేసి 93 శాతం పోలింగ్ జరిగింది. 133 పోలింగ్ బూత్ లో 803 మంది ఓటర్లకు గాను 725 మంది ఓట్లు వేశారని 90 శాతం పోలింగ్ జరిగింది. ఆలూ డి పంచాయతీలో 134 పోలింగ్ బూత్ లో 81 8 మంది ఓటర్లకు గాను 727 మంది ఓట్లు వేశారని 88 శాతం పోలింగ్ జరిగింది. 134%ూ% పోలింగ్ బూత్ లో 756 మంది ఓటర్లకు గాను 661 మంది ఓట్లు వేశారని 87 శాతం పోలింగ్ జరిగింది. హళ్లికేర పంచాయతీలో 135 పోలింగ్ బూతులో 850 మంది ఓటర్లకు గాను 769 మంది ఓట్లు వేశారని 90 శాతం పోలింగ్ జరిగింది. 136 పోలింగ్ బూత్ లో 450 మంది ఓటర్లకు గాను 392 మంది ఓట్లు వేశారని 87 శాతం పోలింగ్ జరిగినట్లు తెలిపారు. 138 పోలింగ్ బూత్ లో 650 మంది ఓటర్లకు గాను 600 మంది ఓట్లు వేశారని 92 శాతం పోలింగ్ జరిగింది. మధు డి పంచాయతీలో 140 పోలింగ్ బూతులో 892 మంది ఓటర్లకు గాను 791 మంది ఓట్లు వేశారు. 88 శాతం పోలింగ్ జరిగింది. 141 పోలింగ్ బూత్ లో 918 మంది ఓటర్లకు గాను 837 మంది ఓట్లు వేశారు. 91 శాతం పోలింగ్ జరిగింది. 142 పోలింగ్ బూత్ లో 778 మంది ఓటర్లకు గాను 707 మంది ఓట్లు వేశారు. 90 శాతం పోలింగ్ జరిగింది. పి.బ్యాడిగెర పంచాయతీలో 144 పోలింగ్ బూత్ లో 748 మంది ఓటర్లకు గాను 647 మంది ఓట్లు వేశారు. 86శాతం పోలింగ్ జరిగింది. 145



పోలింగ్ బూత్ లో 614 మంది ఓటర్లకు గాను 501 మంది ఓట్లు వేశారు. 81 శాతం పోలింగ్ జరిగింది. 146 పోలింగ్ బూతులో 769 మంది ఓటర్లకు గాను 681 మంది ఓట్లు వేశారు. 88 శాతం పోలింగ్ జరిగింది. నరసాంభూది పంచాయతీలో 147 పోలింగ్ బూత్ లో 985 మంది ఓటర్లకు గాను 930 మంది ఓట్లు వేశారు. 94 శాతం పోలింగ్ జరిగింది. 148 పోలింగ్ బూత్ లో 785 మంది ఓటర్లకు గాను 708 మంది ఓట్లు వేశారు. 90 శాతం పోలింగ్ జరిగింది. రామనపల్లి పంచాయతీలో 149 పోలింగ్ బూత్ లో342 మంది ఓటర్లకు గాను 311మంది ఓట్లు వేశారు. 90 శాతం పోలింగ్ జరిగింది. 150 పోలింగ్ బూత్ లో902 మంది ఓటర్లకు గాను 827 మంది ఓట్లు వేశారు. 91 శాతం పోలింగ్ జరిగింది. ఇరిగేపల్లి పంచాయతీలో 151 పోలింగ్ బూతులో 765 మంది ఓటర్లకు గాను 714 మంది ఓట్లు వేశారు. 93శాతం పోలింగ్ జరిగింది. 152 పోలింగ్ బూతుల 716 మంది ఓటర్లకు గాను 653 మంది ఓట్లు వేశారు. 91 శాతం పోలింగ్ జరిగింది. అగళి పంచాయతీలో 153 పోలింగ్ బూతులో 777 మంది ఓటర్లకు గాను 674 మంది ఓట్లు వేశారు 86 శాతం పోలింగ్ జరిగింది. 153ఏ పోలింగ్ బూత్ లో 784 మంది ఓటర్లకు గాను 676 మంది ఓట్లు వేశారు 86 శాతం పోలింగ్ జరిగింది. 154 పోలింగ్ బూత్ లో 1172 మంది ఓటర్లకు గాను 1016 మంది ఓట్లు వేశారు 86 శాతం పోలింగ్ జరిగింది. 155 పోలింగ్ బూతులో 1190 మంది ఓటర్లకు గాను1050 మంది ఓట్లు వేశారు 91 శాతం పోలింగ్ జరిగింది. జూన్ 4వ తేదీన లేపాక్షి బిట్స్ కాలేజీలో ఎమ్మెల్యే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహిస్తారని రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అగళి ఎస్సై వీరేశ్, ఏఎస్ఐ బషీర్ లు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు..

## - పలుచోట్ల ఈవీఎంల మొరాయింపు - ప్రశాంతంగా పోలింగ్..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా సోమవారం నిర్వ హించిన పార్లమెంటు, శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రారంభంలో ఈవీఎంలు మొరా యించాయి. చెదురు మొదలు సంఘటనలు నెలకొన్న సకాలంలో పోలీసులు అదుపు చేశారు. ఓటర్లు ఉత్సా హంగా తమ ఓటు హక్కు వినియోగించడానికి భారీగా తరలి వచ్చారు. స్థానిక 56 పోలింగ్ బూత్ లో ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభిం చగానే ఈవీఎం మోరాయించడంతో సుమారు రెండు గంటల పాటు ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. వరుసలోని వృద్ధులు, చిన్నపిల్లల తల్లులు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వరు సలో నిలవలేక పలువురు ప్రక్కకు చేరి నేలపై కూర్చున్నారు. సమీప గృహస్తులు ఇళ్లకు వెళ్లిపోయారు. దొరిగల్లులో ఈవీఎం మొరాయించింది. మర్తాడులో వాలెట్ యూనిట్ మార్చడం జరిగింది. వీటితోపాటు పలు కేంద్రాలలో ప్రారంభ సమయంలో ఈవీఎంలు మొ



రాయించినట్లు సమా చారం. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో నూ, జొన్నల కొత్తపల్లి పోలింగ్ కేంద్రంలోనూ కొద్దిపాటి ఉద్రిక్త త నెలకొనగా పోలీసులు అదుపులోకి తెచ్చారు.

తమ ఓటు హక్కు వినియోగించడం కోసం దూంˆప్రాంతాల నుండి ఓటర్లు తరలిరావ డంతో పోలింగ్ శాతం పెరగనున్నట్లు సమా చారం. నూతన ఓటర్లుగా నమోదైన యువతి యువకులు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియో గానికి బారులు తీరారు. వృద్ధులు, వికలాంగులు నడవ లేని స్థితిలో ఉన్న వారు సైతం ఓటు హక్కు వినియోగిం చడానికి తరలి వచ్చారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బార్లు తీరి ఓటు వేయడం జరిగింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జై భారత్ నేషనల్ పార్టీ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకుల రాఘవేంద్ర సోమవారం జరిగిన ఎన్నికల్లో నగరంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, నీతి, నిజాయితీ గల అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.

